Regd. No. H. NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 17-11-1978

మీ ఆధునిక రైసుమిల్లులకు
అధిక దిగుబడులకు
ELEPHANT BRAND
ఏనుగుమార్కు రబ్బరు రోల్సు
మరియు కోను రబ్బర్లనే వాడండి
తయారుచేయువారు: అర్జానో
రబ్బర్స్ ప్రై. లి., ఢిల్లీ.
బ్రాంచి ఆఫీసు: విజయవాడ.
ఇతర వివరములు:
సాధు నారాయణరావు & కో
నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 46

యిల్లు అమ్మబడును

రామమూర్తి నగర్‌లో 16/1770 ఇల్లు, 60 అంకణముల స్థలములో 8 అంకణముల కట్టుబడి కలిగినది. అన్ని వసతులు కలది. పొగతోట యం. జి. ఆఫీసుకు ఎదురుగా రైలు కట్టకు తూర్పు. యల్. యం. టి కి ఎదురువీధిలో కళ్యాణమంటపము. వివరములకు అడుగుడి:

రామిరెడ్డి

# ముఖ్యమంత్రి పరిస్థితి ఇప్పుడు కుదుటపడింది!

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి పరిస్థితి యిప్పుడు కొంత కుదుటపడింది. ఏ వ్యక్తిత్వం యెన్నాళ్ళుంటుందో, ఏ మంత్రి యెప్పుడు దిగిపోతాడో తెలియని ఈ రాజకీయ అస్థిర వాతావరణంలో, కొన్ని వదిదుడుకుల తర్వాత యిప్పుడు డాక్టరు చెన్నారెడ్డి ముఖ్యమంత్రిత్వం స్థిరపడినదాయులు స్పష్టంగా కనిపిస్తున్నాయి అంటే డాక్టరు చెన్నారెడ్డి అధిగమించవలసిన అవరోధాలు లేకపోలేదు. రాబోయే రెండుమూడునెలలలోనే, ఒకదానివెంట ఒకటిగా వస్తున్న కీలకమైన లోకసభ ఉపయెన్నికలు, పంచాయితీ, మునిసిపల్ ఎన్నికలు ముఖ్యమంత్రి పలుకుబడిని పరీక్షించే అవకాశం వుంది.

శ్రీమతి ఇందిరాగాంధి దిక్కమగలూరు ఎన్నికల విజయాన్ని అభినందించి, ముఖ్యమంత్రి రాజధానికి తిరిగిరాగానే మంత్రి

> **మా హైదరాబాదు విలేఖరి**

వర్గంలో మార్పులు, చేర్పులు తప్పనిసరిగా జరుగుతాయని ఆశించినవారు ఆశాభంగమే పొందారు. అయితే యిది తాత్కాలికమైన నిస్పృహమాత్రమే.

శ్రీమతి గాంధీ ఇంగ్లండు పర్యటన ముగించుకొని తిరిగిరాగానే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగితీరుతుందని రాజకీయ పరిశీలకులు గట్టిగా చెపుతున్నారు.

అంతర్గతమైన విభేదాలను పరిష్కరించి, జనతా కాంగ్రెసును పటిష్టంచేసి, తమకు అనుకూలంగా వీస్తున్న యిప్పటి గాలులను ఇందిరా ప్రభంజనంగా మార్చే ప్రయత్నంలో, శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్ర మంత్రివర్గంలో జనసరమని భావించిన వారికి తప్పకుండా స్థానం కల్పించవలసిన పరిస్థితి ప్రస్తుతం వుంది. ఉభయకాంగ్రెసుల కలయికకు సంబంధించి వినబడుతున్న నీలివార్తలు నిజంగా మారితే

—తరువాయి 6వ పేజీలో

# రెండుహత్యలు-

## కోవూరు నడివీధిలో ఒక యువకుడు- మైపాడు సముద్రతీరంలో యువతి

అస్తిహత్య, అక్రమసెక్స్ అనుభవం- ఇవిరెండూ గనక లేకపోతే, అసలు పెద్ద నేరాలన్నవే జరగవు పొమ్మన్నారొకరు! అస్తి మాట్లాడనలే, సోషలిస్టుదేశాల్లో ఉండదనుకోండి; అక్రమ సెక్స్ అనుభవమన్నది ఎక్కడ ఉండదో ఈ మధ్యకాలంలో వెతికి చూసుకోవాల్సిందే! నేరాలకు మూలకారణాలైన ఈరెండు ఈవారం నెల్లూరు పరిసరాల్లో రెండు హత్యలకు కారణమయ్యాయి.

మైపాడు సముద్రతీరాన 13 తేది రాత్రి ఒక పాతికేళ్ళ యువతిని ఎవరో హత్య చేసి పారేసివెళ్ళిపోయారు. ఇది సెక్స్ హత్య అయివుంటుందని గట్టి అనుమానం. 10 తేది కోవూరులో పట్టపగలు నట్టనడి బజార్లో ఒక యువకుణ్ణి పొడిచి చంపేశారు. ఇది అస్తికోసం జరిగినహత్య అంటున్నారు.

మైపాడు హత్య ఒక 'మిస్టరీ'గా ఉంది. హత్యజరిగి నాలుగురోజులైనా ఇంతదాకా ఆమె ఎవరో, ఏ ప్రాంతానికి చెందినదో, ఎవరామెను హత్యచేశారో, ఎందుకు చేశారో, ఎక్కడ చేశారో - ఏమీతేలలేదు. ఒకేఒక క్లూ దొరికింది. అది ఆమె మెడలోని మంగళసూత్రంలోవున్న 'శిలువ'. దాన్నిబట్టి ఆమె క్రైస్తవ స్త్రీ అయివుండవచ్చునను కొంటున్నారు.

మైపాడు గెస్టుహౌసుకు దక్షిణంగా, బకింగ్‌హామ్ కాల్వఒడ్డున, కర్రతుమ్మ గుబుర్లలో, 14 తేది ఉదయం ఆమె శవాన్ని

—తరువాయి 6వ పేజీలో



# ఉత్తర క్రియలు

●

మా తల్లి

## పాలిచర్ల పద్మమ్మగారు

5.11.78 తేది మధ్యాహ్నం 12.20 గంటలకు స్వర్గస్తులైరి వారి కర్మక్రతువులు

21-11-78 మంగళవారం నిలుపు

22-11-78 బుధవారం ఎత్తురేపు

మానేగుంటపాడు గ్రామంలో మా స్వగృహమున జరుగును. కాన తెలుపడమైనది.

ఇట్లు

| కొడుకులు: | కోడళ్ళు: | కుమార్తె — అల్లుడు |
|---|---|---|
| పాలిచర్ల గోపాలరెడ్డి | సౌజన్యమ్మ | యరకాక కామేశ్వరమ్మ |
| ,, జనార్దనరెడ్డి | శారదమ్మ | ,, కోటారెడ్డి |
| ,, కోదండరామరెడ్డి | ప్రమీలమ్మ | |
| ,, చంద్రశేఖరరెడ్డి | సునందమ్మ | |
| ,, భాస్కరరెడ్డి | కామాక్షమ్మ | |

శ్రీ లక్ష్మీనృసింహాయనమః

# కోటి తులసి బిల్వదళార్చన

వేదగిరిపై తేది 1-12-78 నుండి 9-1-79 వరకు మండల దీక్షతో (40 రోజులు)
కోటి తులసి బిల్వదళార్చన జరుగును

## నిత్యకార్యక్రమము

ఉ. 5 గం.కు సుప్రభాతం, 5-30 గం.కు శ్రీ స్వామివారి తిరుమంజనము (అభిషేకము), 6-15 గం.కు శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి తిరుమంజనము, 7-00 గం.కు కోటి తులసి బిల్వదళార్చనల ప్రారంభం, 9 గం.కు నిత్యహోమము, మ. 1 గంటకు కర్పూర హారతి, మంత్రపుష్పము, ఉభయదాతలకు ఆశీర్వచనము, తీర్థప్రసాదములు, 1-30 నుండి వేదాంతోపన్యాసములు, 3 గం.కు శ్రీ స్వామివారికి తులసీ కళ్యాణము (బ్రహ్మాండపురాణాంతర్గత వ్రతోక్త విధిననుసరించి) సా. 5 గం.కు శ్రీ ఆదిలక్ష్మీదేవికి కుంకుమపూజ జరుగును.

పై మహాకార్యమును విధివిధానముగా నిర్వర్తించుటకు ఋత్విజులు, తులసి పత్రి, బిల్వదళములు, హోమమునకు వలయు ఆజ్యాది ద్రవ్యములు, మిక్కిలి వ్యయసాధ్యమైన సాధన సామగ్రి, నైవేద్యము, అన్నకోటి, అలంకరణలు, నిర్వహించుటకు, వ్యయ ప్రయాసలతోడు చాలా ధనావసరము కలిగిన బృహత్క్రతువిధియని ఆస్తికమహాశయు లెల్లరెరిగినదే.

పై కార్యక్రమమునకు దాతలు భక్త్యుత్సాహములతో ముందుకువచ్చి, మనజిల్లాలో మును పెన్నడూ జరుగని ఈ దైవకార్యంలో యథాశక్తి భాగస్వాములై పాల్గొని ఉభయదాతలై శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి కృపాకటాక్షములకు పాత్రులకాగోరుచున్నాము.

### ఉభయముల వివరములు

1) ఒకరోజు ఉభయమునకు ఖర్చు (రెండున్నరలక్షల తులసీపూజకు) రూ. 2000 లు (పై ఉభయమును ఒకరు లేదా కొంతమందికలసి చేయించుకొనవచ్చును) 2) యాత్రైనెల తులసి దళార్చనకు రూ. 400 లు, 3) నిత్యహోమమునకు (ఒకరోజుకు) రూ. 356 లు, 4) నిత్య తులసి కల్యాణమునకు రూ. 516 లు, 5) శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి తిరుమంజనమునకు రూ. 116 లు, 6) శ్రీ ఆదిలక్ష్మీఅమ్మవారి తిరుమంజనమునకు రూ. 116 లు. ప్రతిరోజూ కార్యక్రమమునకు ఉభయకర్తలు, కమిటీవారితో సహకరించి, సకాలమునకువచ్చి, వారివారి గోత్రనామములతో సంకల్పము చెప్పించుకొని, కార్యక్రమములో నిమగ్నులు కావలయును.

### కార్యక్రమ నిర్వహణ

ఎండోమెంటు డిప్యూటీ కమీషనరువారి సూచనమేరకు పండమండిలో ఏర్పడిన కోటి దళార్చన కమిటి, ఇద్దరు కోశాధికారులతో ఉభయదాతలు విరాళముగా నొసగు ధన కనక వస్తు వాహనాది సమస్తమునకు నెల్లూరు ఎండోమెంటు అసిస్టెంటు కమీషనరువారి ముద్రతో పక్కా రశీదు పొందుటయేకాక, జమా ఖర్చులు తనిఖీచేయబడును. ఈ కార్యక్రమమునకు చందాలిచ్చు దాతలు నేరుగా లేదా కోశాధికారులద్వారా విజయాబ్యాంకులో జమకట్టి రశీదులు పొందవచ్చును, ఈ వివరములన్నియు భక్తులు తెలిసియుండుటకై యివ్వబడినవి. 29_10_78 తేదివరకు గతవారంలో ఈ కోటి దళార్చన విధి నిర్వహణమునకై ముందుకువచ్చి సహకరించి రూ. 2000 లు వాగ్దానముచేసిన పదిమంది దాతలుగాక, క్రొత్తగా ఈ వారంలో ముందుకువచ్చినదాతలు:_

1 శ్రీ బండి కొండారెడ్డి,
2 శ్రీ నాళం రమణయ్య (ద్వారా)
3 శ్రీ ఆనం గోపాలకృష్ణారెడ్డి,
4 శ్రీ తిరుపతి బలరామయ్య,
5 శ్రీ వి. శ్రీనివాసులునాయుడు,
6 శ్రీ బక్కా వెంకటస్వామిరెడ్డి,
7 శ్రీ కామిశెట్టి ఆదిశేషయ్య,
8 శ్రీ మాదాల బాలతిమ్మయ్య,
9 శ్రీ పొత్తూరు అయ్యన్నశెట్టి,
10 శ్రీ పాదెళ్ల శ్రీరాములురెడ్డి,
11 శ్రీ దర్శి నారాయణశెట్టి

భక్తులెల్లరు మీకు కావలసిన ఉభయములను వెంటనే నిర్ణయించుకొని కోశాధికారులైన 1. గట్టుపల్లి సుబ్రహ్మణ్యం, విజయాబ్యాంకు ట్రంకురోడ్డు. నెల్లూరు. 2. యడ్లపల్లి గోవిందుశెట్టి స్టోర్‌హౌస్‌పేట, నెల్లూరువారివద్ద చెల్లించి రశీదులను పొందవలయును. తులసిపత్రిని ఉచితముగాకాని లేక ఖరీదునకుగాని సప్లయి చేయగలిగినవారు పైవారలకు తెలుపవలసినదిగా కోరుచున్నాము.

కోటి దళార్చన కమిటి.


# దశమ వార్షికోత్సవం

మేము పది సంవత్సరములు దిగ్విజయ యాత్ర పూర్తిగావించి

పదకొండవ సంవత్సరంలో

అడుగిడుతున్న ఈ శుభసమయంలో అన్నివిధాలా మాకు
సహాయ, సహకారములను అందించిన

మా శ్రేయోభిలాషులకు,
రైతుసోదరులకు మా హార్దికాభివందనములు

## జనత ఇంజనీరింగ్ కంపెని

బృందావనం – నెల్లూరు
ఫోన్: 877.

ఆథరైజ్డ్ డీలర్లు: ఫీల్డ్‌మార్షల్ - గంగాధర్ ఆయిల్ ఇంజన్లు; జి. ఇ. సి. - పి. ఇ. ఇ., జ్యోతి, బాట్లీబాయ్ మోటార్లు, కిల్ బర్న్స్, జ్యోతి ఎలక్ట్రిక్ స్టార్టర్లు; జెనిత్, జి. ఎస్. టి. పైపులు; జ్యోతి ప్యాడి త్రెషర్స్.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore-(A. P.)